పేద విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కె.కోటపాడు: పూర్వ విద్యార్థుల కలయికలో తోటి స్నేహితుని కుటుంబాన్ని ఆదుకోవడంలో ఎంతో సంతృప్తినిచ్చిందని విద్యార్థులు అంటున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి మండలంలో మేజర్ పంచాయతీ చౌడువాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2006-07 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థినీ, విద్యార్థులు అపూర్వ కలయిక చౌడువాడ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగింది. ఇప్పటివరకు ఎంతో మంది పూర్వ విద్యార్థులు కలుస్తున్నారు, వెళ్లిపోతున్నారు తప్ప వారి కుటుంబాల గురించి ఆలోచించే పరిస్థితి లేదు. కాని ఈ విద్యార్థులు తన తోటి విద్యార్థి మరణించాడని, ఆ కుటుంబం ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని స్నేహితులు ఆర్థిక సహాయం అందించాలని సంకల్పించారు. అప్పట్లో వీరితో చదివిన దుర్గి శ్రీనివాసరావు ప్రమాదవశాత్తు మరణించడంతో వారి కుటుంబం దీనావస్థలో ఉండడం గమనించిన విద్యార్థులు మరణించిన శ్రీనివాసరావు భార్య, ఇద్దరు ఆడపిల్లలకు బాసటగా నిలిచి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.

ఘనంగా గిరిబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పద్మనాభం: మండల కేంద్రమైన పద్మనాభం జంక్షన్‌లో ఉన్న మండల వైసీపీ పార్టీ కార్యాలయంలో ఆదివారం విశాఖపట్నం జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ ఎస్.గిరిబాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా వైసీపీ అధ్యక్షుడు కోలా గురువులు హాజరై గిరిబాబుకి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి పార్టీని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాంబాబు మాట్లాడుతూ పార్టీ ఆదేశాలను నాయకులు, కార్యకర్తలు పాటిస్తూ పార్టీ గెలుపునకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు కోరాడ లక్ష్మణరావు, మండల వైసీపీ ఉపాధ్యక్షులు అమజూరి అప్పారావు, పార్టీ నాయకులు సన్యాసినాయుడు, టి.పద్మనాభం గురునాయుడు, ఈశ్వరరావు, నారాయణరావు, సత్యనారాయణ, మామిడి శివ, బి.గురు నాయుడు, బి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయాలి

విశాలంధ్ర - అచ్యుతాపురం: భీమిలిలో ఈ నెల 27న జరగనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సభను జయప్రదం చేయాలని యలమంచిలి ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు అన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలు, నియోజకవర్గాల వైసిపి కుటుంబ సభ్యులతో జరుగు బహిరంగ సభలో అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా సభకు సంబంధించి దిశ, నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ), యలమంచిలి మున్సిపల్ చైర్మన్ పిల్లా రమా కుమారి, నియోజకవర్గ నాలుగు మండలాల ముఖ్య నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

శోభాయాత్రలో రామభక్తులు సందడి

విశాలాంధ్ర - పెందుర్తి: అయోధ్యలో బాల రాముడు విగ్రహ ప్రతిష్టను పురస్కరించుకొని పెందుర్తిలో రామభక్తులు పలుచోట్ల శోభాయాత్రలు నిర్వహించారు. పాత పెందుర్తి రామాలయం నుండి వేపగుంట వరకు రామభక్తులు భారీ ర్యాలీ నిర్వహించగా కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ గొర్లె రామునాయుడు, టిడిపి నాయకులు వేగి పరమేశ్వరరావు, వైసీపీ నాయకులు దాడి రమణ చిట్టి తదితర ప్రముఖులు పాల్గొని రామనామాలతో నినదించారు. అలాగే చీమలపల్లి రామాలయం వద్ద నిర్వహించిన యాత్రలో జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు పాల్గొని రామ నామాలు జపించారు. అక్కడ జరిగిన పూజల్లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

అధ్వాన్న స్థితిలో పాఠశాల భవనం

విశాలాంధ్ర - ఆనందపురం: ప్రస్తుత పరిస్థితుల్లో రోజురోజుకీ ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థుల తల్లిదండ్రులకు మక్కువ తగ్గినప్పటికీ, చాలావరకు నిరుపేద కుటుంబాలు ప్రైవేట్ పాఠశాలలలో చదివించలేక ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు చదువు నేర్పించుకుంటున్నారు. అటువంటిది పిల్లలు భవిష్యత్తును తీర్చిదిద్దే పాఠశాలల పరిస్థితి పూర్తి అధ్వాన్న స్థితిలో ఉంటే ఆ తల్లిదండ్రులు ఏ విధంగా ఆలోచిస్తారు. వివరాల్లోకి వెళితే మండలంలో వేములవలస గ్రామపంచాయతీ పరిధిలో నేషనల్ హైవేకు కూత వేటు దూరంలో ఉన్న ఎస్సీ కాలనీ, 6వ వార్డులో పాఠశాల భవనం పూర్తి శిథిలావస్థలో ఉండటం వల్ల రోజు రోజుకి పరిస్థితి చాలా దారుణంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇందులో సుమారు 150 మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. భవనం పెచ్చులూడి విద్యార్థులపై ఎప్పుడు పడిపోతుందో తెలియని పరిస్థితి. పిల్లలు సెలవు దినాల్లో ఆటపాటలు ఇక్కడే కొనసాగిస్తారు. కనీసం ఇక్కడ పారిశుద్ధ్య వసతులు కూడా లేవు. మరుగుదొడ్లు, త్రాగునీరు సమస్య నిత్యం వెంటాడుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, నాయకులు పాఠశాల భవనంపై దృష్టి పెట్టి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

ఆట, పాటలతో ఆత్మీయ సందడి



విశాలాంధ్ర - గాజువాక: ఆట, పాటలతో తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం అలరించింది. తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆదివారం ఆత్మీయ సందడి ఘనంగా నిర్వహించింది. కార్యక్రమానికి సంఘం అధ్యక్షుడు, ఉక్కు జనరల్ మేనేజర్ ఎస్.కుమారస్వామి అధ్యక్షతన జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సందడి కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన తమ ఉద్యోగులు ఉక్కులో విధులు నిర్వహిస్తూనే సంఘం ఐక్యతను చాటాలని అన్నారు. ఈ వేడుకలలో తెలంగాణ ఉద్యోగుల కుటుంబాలు పలు సాంస్కృతిక, క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి జి.ఆనంద్, ప్రతినిధులు బి.వెంకటేశ్వర్లు, ఎస్.నర్సింగరావు, జి.మల్లేశం, జె. శ్రవణ్ కుమార్, టి.ప్రభాకర్, ఎం.గోపాల్, ఎస్.బలరాం, టి.కనక రాజు, ఆర్. నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత హోమియో వైద్య శిబిరం

విశాలాంధ్ర - భీమిలి: కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 68వ ఉచిత హోమియో మెడికల్ క్యాంపు నిర్వహించారు. 105 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా హెూమియో మందులు అందజేసినట్టు ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు టి.జగన్నాధ రావు, టిజె మోహన్, ఫౌండేషన్ ప్రతినిధులు కేఎస్ఎన్ మూర్తి, కె.చంద్ర శేఖర్, కేవీ భానోజీరావు, కే.శ్రీనివాసరావు, ఫౌండేషన్ సభ్యులు వి.లక్ష్మణరావు, వి.రాంబాబు, ఎం.శంకర్, గంధ రాము, దివ్య పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధే వైసీపీ ధ్యేయం

విశాలాంధ్ర - మల్కాపురం: మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడమే వైసీపీ ధ్యేయమని 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం వార్డు పరిధి ఎకేసీ కాలనీలో సీఓఆర్పీల ఆధ్వర్యంలో డ్వాక్రా రుణమాఫీ నిమిత్తం నిర్వహించిన డ్వాక్రా మహిళల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం జగన్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలుచేస్తూ వారికి ఆర్థిక తోడ్పాటును అందిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆడారి ఆనంద్ కుమార్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్లస్టర్ -1 యువజన విభాగం అధ్యక్షులు గంట వర్మ, సీఓ శివ, ఆర్పీలు సంతు, ఈశ్వరీ, ఉమా పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్‌లో ఎంపీ జీవీఎల్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ గ్రౌండ్స్‌లో ఇటీవల సంక్రాంతి సంబరాలను నిర్వహించిన ప్రదేశంలో బీజేపీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమ్మిడి సుజాత రాజ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరంగం ధనేశ్వరరావు, బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షురాలు టి.భారతి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ధోని నాగరాజు, కూరాడ పావని, రామకృష్ణ, కేవీ.రమణ పాల్గొన్నారు.

బీసీల సంక్షేమానికి టీడీపీ పెద్దపీట

విశాలాంధ్ర - పరవాడ: టీడీపీ హయాంలోనే బీసీలకు పెద్దపీట వేసి వారి సంక్షేమానికి, అభివృద్ధికి చేయూతనందించడం జరిగిందని మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. పరవాడ మరిడిమాంబ కళ్యాణ మండపంలో ఆదివారం సాయంత్రం జరిగిన జయహెూ బీసీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. టీడీపీతోనే బీసీలకు మేలు జరిగిందని, భవిష్య త్తులో మరింత మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ నాలుగున్నరేళ్ళ వైసీపీ పాలనలో బీసీలకు ఒరిగిందేమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పైల జగన్నాధరావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అట్టా సన్యాసప్పారావు, మండల పార్టీ అధ్యక్షుడు వియ్యపు చిన్న, మాజీ సర్పంచ్ బంధం వెంకటరమణ, నగిరెడ్డి చిన్నారావు, బొండా సన్ని దేముడు తదితరులు పాల్గొన్నారు.

బాలదేవ్ హౌస్ అరెస్ట్

విశాలాంధ్ర - అరకులోయ: అంగన్వాడీల సమ్మె సందర్భంగా చలో విజయవాడ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తుంది. అరకులోయలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్‌ను ఆదివారం పోలీసులు గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాల్సింది పోయి గృహ నిర్బంధాలు చేయడం తగదన్నారు. ఇప్ప టికైనా రాష్ట్ర ప్రభుత్వం మొండివైఖరిని విడనాడి అంగన్వా డీల సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

కామ్రేడ్ లెనిన్ చిరస్మరణీయులు

విశాలాంధ్ర - విశాఖ: సోషలిస్టు దేశ వ్యవస్థాపకుడు లెనిన్ శత వర్ధంతి కార్యక్రమాన్ని సీపీఐ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. లెనిన్ చిత్రపటానికి సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1917 అక్టోబర్ విప్లవం విజయవంతం చెయ్యడానికి లెనిన్ కృషి చేశారని అన్నారు. పటిష్ఠమైన కార్మిక వర్గ పార్టీ ఉన్నప్పుడు, పరిస్థితులు కలిసి వచ్చినప్పుడు వెనుకబడిన దేశంలో కూడా విప్లవాన్ని తీసుకురావచ్చని అన్నారు. అందుకు కావలసిన సైద్ధాంతిక ప్రాతిపదికలను లెనిన్ అభివృద్ధి చేశాడని చెప్పారు. లెనిన్ 53ఏళ్లకే మరణించగా విప్లవం విజయవంతమైన తరువాత ఏడేళ్ళు మాత్రమే జీవించి ఉన్నాడని తెలిపారు. ఈ సందర్భంగా సోషలిజం వర్ధిల్లాలి.. క్యాపిటలిజం నశించాలి... అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ.విమల, జి.ఎస్.జె. అచ్యుతరావు, షేక్ రెహమాన్, వి.చంద్రశేఖర్, సి.ఎన్.క్షేత్రపాల్, నాయకులు జి.కాసులరెడ్డి, ఎన్. నాగభూషణం, టివి రావు, అశోక్, భా.నా.స. నాయకుడు కె.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: మనిషిని మనిషి దోచుకునే దోపిడీ వ్యవస్థను కూల్చి ప్రపంచంలోనే సోషలిస్టు వ్యవస్థను సోవియట్ యూనియన్ లో ఏర్పాటు చేసి అందరూ సమానంగా బతికే స్వేచ్ఛ తీసుకొచ్చిన మొట్ట మొదటి వ్యక్తి కామ్రేడ్ లెనిన్ చిరస్మరణీయుడని సీపీఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ పేర్కొన్నారు. లెనిన్ శత వర్ధంతిని అనకాపల్లి సీపీఐ కార్యాలయంలో వై.ఎన్.భద్రం అధ్యక్షతన నిర్వహించారు. లెనిన్ చిత్ర పటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆయన మాట్లా డారు. కారల్ మార్క్స్ రాసిన కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని సోవియట్ రష్యాలో అనేక పోరాటాలు చేసి గెలుపోటములు చవిచూసి చివరకు సోషలిస్టు సామ్రాజ్యాన్ని ఆ దేశంలో పరిచయం చేసిన ప్రపంచంలో మొట్టమొదటి వ్యక్తి లెనిన్ అని కొనియాడారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, నాయకులు రెడ్డిపల్లి అప్పలరాజు, తాకాసి వెంకటేశ్వరరావు, బుద్ధ వీరభద్రరావు, పెంటకోట నూక ప్రసాద్, కాండ్రేగుల శ్రీనివాస రావు, ఎంపీ రాజు, ఎం.అప్పలరాజు, ఎన్.సత్యనారాయణ, వియ్యపు రాజు, వి.పోతురాజు, పెంటకోట వాసు తదితరులు పాల్గొన్నారు.

పాడేరు: సామాజిక జాతీయ దురహంకారాన్ని లెనిన్ ఎండగట్టారని సీపీఐ జిల్లా నాయకులు కూడ రాధాకృష్ణ, మండల కార్యదర్శి చంటిబాబు అన్నారు. ఆదివారం లెనిన్ 100వ వర్ధంతిది అల్లూరి జిల్లా సిపిఐ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విప్లవం వివిధ దేశాల్లో వేర్వేరు సమయాల్లో పరిపక్వ స్థితికి రావడానికి అవకాశముందని లెనిన్ భావించారని, రష్యాలో పెట్టుబడిదారీ విధానం, ఆనాటి ఇతర పెట్టుబడిదారీ దేశాల్లోలాగా అభివృద్ధి చెందకపోయినా, సామ్రాజ్యవాద దేశాల గొలుసులో అది బలహీనమైన ప్రాంతం కావడం చేత, అక్కడ విప్లవం విజయవంతం కావడానికి అవ కాశం ఉంటుందని లెనిన్ భావించారన్నారు. ఆ అవకా శాన్ని జారవిడవకుండా కార్మికవర్గం విప్లవానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. 1917 ఫిబ్రవరిలో రష్యాలో ప్రజ్వరిల్లిన బూర్జువా ప్రజాతంత్ర విప్లవం జార్ రాచరికాన్ని కూలదోసిందన్నారు. ఈ కార్యక్రమంలో వంతల కృష్ణారావు, పాంగి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు పార్టీల్లో బలమైన ఐక్యతను తీసుకురావాలి

సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చలసాని రాఘవేంద్రరావు

విశాలాంధ్ర - విశాఖ: దేశంలోని కమ్యూనిస్టు పార్టీల్లో బలమైన ఐక్యతను తీసుకురావలసిన అవసరం ఉందని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చలసాని రాఘవేంద్రరావు అభిప్రాయపడ్డారు. విశాలాంధ్ర బుక్ హౌస్, ప్రజాశక్తి బుక్ హౌస్ ఆధ్వర్యంలో లెనిన్ శత వర్ధంతి సభ విశాఖలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని కమ్యూనిస్టు పార్టీలు రాబోయే కాలంలో ప్రధాన పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని అన్నారు. కమ్యూనిస్టు పార్టీలు తమ బలహీనతలను గుర్తించి ఐక్యతను సాధించాలని అభిప్రాయపడ్డారు. రష్యా విప్లవ స్ఫూర్తితో మనదేశంలో కమ్యూనిస్టు ఉద్యమం ప్రారంభమైన తరువాత కమ్యూనిస్టులు ఎన్నో త్యాగాలు చేశారని చెప్పారు. రష్యాలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని విజయవంతం చేయడం కోసం ఎత్తుగడలతో కూడిన విప్లవ కార్యాచరణను లెనిన్ అనుసరించారని చెప్పారు. 17 ఏళ్ల వయస్సులోనే జార్ చక్రవర్తి నిర్బంధాన్ని లెనిన్ ఎదుర్కొన్నారని తెలిపారు. దేశం నుంచి బహిష్కరణకు గురై ప్రవాసంలో ఉన్నప్పుడు రష్యాలో విప్లవ పరిస్థితులు పరిపక్వమయ్యాయని భావించి తిరిగి వచ్చి విప్లవాన్ని సాధించారని చెప్పారు. ఈ క్రమంలో అనేక సమస్యలను, నిర్బంధాన్ని అధిగమించి ప్రజల్ని, కార్మిక వర్గాన్ని విప్లవానికి సిద్ధం చేశారని చెప్పారు. పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధి చెందిన యూరప్ దేశాలు, అమెరికాలో ముందుగా కమ్యూనిస్టు విప్లవం వస్తుందని మార్క్స్, ఏంగెల్స్ భావించారని, దానికి భిన్నంగా వెనుకబడిన, రైతాంగం అధిక సంఖ్యలో ఉన్న రష్యాలో తొలిసారి విప్లవం విజయవంతమైందని తెలిపారు. మానవాళి కోసం రూపొందించిన మార్క్సిస్టు సిద్ధాంతాన్ని ఆచరణలోకి తీసుకువచ్చిన లెనిన్ మానవ జాతి ఉన్నంతకాలం చిరస్థాయిగా ఉండిపోతారని అన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసనమండలి సభ్యులు ఎం.వి.ఎస్. శర్మ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రపంచంలో దోపిడీ రాజ్యాలను కూల్చి కార్మిక రాజ్యాలను స్థాపించిన నాడే ప్రజలకు దోపిడీ నుండి విముక్తి కలుగుతుందని అన్నారు. మార్క్స్, ఏంగెల్స్ సిద్ధాంతాన్ని లెనిన్ ఆచరణలో పెట్టి రష్యాలో దోపిడీ వ్యవస్థను కూల్చి కార్మికవర్గరాజ్యాన్ని స్థాపించి నాయకత్వం వహించాడని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా మానవాళికి విముక్తి కలిగించే విధంగా కృషి చేసారని చెప్పారు. కార్మిక రాజ్యం స్థాపించడం ఒక్క కార్మికులతోనే సాధ్యం కాదని, దానికి కార్మిక, కర్షక మైత్రి చాలా అవసరమని భావించి ఆచరణలో పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి ఎన్ క్షేత్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎకో వైజాగ్‌పై చిత్రలేఖన పోటీలకు అనూహ్య స్పందన

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఎకో వైజాగ్ మెగా ఆర్ట్ కాంటెస్ట్ పేరున నిర్వహించిన చిత్ర లేఖన పోటీలకు అనూహ్యమైన స్పందన వచ్చిందని, విశాఖ అభివృద్ధికి నగర ప్రజల్లో కలుగుతున్న సామాజిక స్పృహ ఎంతో స్ఫూర్తి దాయకమని విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి అన్నారు. పోర్ట్ స్టేడియంలో గల విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ అండ్ కన్వెన్షన్స్ నందు జీవీఎంసీ, రేంజర్ ఫోర్స్ స్వచ్ఛంద సంస్థ భాగస్వామ్యంతో నిర్వహించిన ఎకో వైజాగ్ మెగా ఆర్ట్ కాంటెస్ట్ పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, డిప్యూటీ మేయర్ జియ్యని శ్రీధర్ పాల్గొన్నారు. మేయర్ మాట్లాడుతూ ఈ మెగా ఆర్ట్ కాంటెస్ట్ పోటీల్లో రెండు వేలకు మందికి పైగా పాల్గొని ఎకో వైజాగ్ అభివృద్ధికి సృజనాత్మక తను జోడించి అద్భుతమైన చిత్రాలను గీశారన్నారు. జీవిఎంసి కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ మాట్లాడుతూ ఎకో వైజాగ్ అభివృద్ధి సహకారానికి ఇంతటి సామాజిక స్పృహ లభించినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ పాల్గొన్న చిత్రకారులకు అభినందనలు తెలియజేశారు ఎకో వైజాగ్ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా విశాఖ నగరంలో 50 శాతం పచ్చదనాన్ని పెంపొందించే దిశగా, నగరంలో గల కొండలపై ఇప్పటికే 2 లక్షల 50 వేల విత్తన బంతులను వెదజల్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, యుసీడీ ప్రాజెక్టు డైరెక్టర్ కెవి పాపునాయుడు, ఎకో వైజాగ్ నోడల్ అధికారి, ప్రాజెక్ట్ అధికారి డి.లక్ష్మి, జీవీఎంసీ ఎస్ఆర్‌యు కోఆర్డినేటర్ శ్రీనివాస, రాజా మణి పాల్గొన్నారు.

107 గ్రామాల్లో రీ సర్వే పూర్తి

విశాలాంధ్ర - అనంతగిరి: మండలంలో 294 గ్రామాలకు గాను 107 గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేసినట్లు తహశీల్దార్ రాంబాయి తెలిపారు. అలాగే 24 గ్రామాల్లో రైతులకు భూహక్కు పత్రాలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. సోమవారం నుంచి ఓటర్ జాబితాలను పోలింగ్ బూత్‌ల వద్ద అందుబాటులో ఉంచుతున్నట్లు ఆమె విలేకరులకు తెలిపారు.

అనారోగ్యంతో రిటైర్డ్ వీఆర్‌ఏ మృతి

విశాలాంధ్ర - జి.మాడుగుల: గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ ఆదివారం రిటైర్డ్ వీఆర్‌ఏ బుక్క కాంతమ్మ మృతి చెందారు. రూరల్ జిల్లా జనసేన పార్టీ జాయింట్ సెక్రెటరీ కిల్లో రాజన్ బుక్క కాంతమ్మ స్వగ్రామం మద్దిగరువుకు చేరుకుని ఆమెకు ఘన నివాళులర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

టీడీపీ విజయానికి కృషి చేయండి

విశాలాంధ్ర - చింతపల్లి: రాబోవు సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ విజయానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులకు ఆ పార్టీ పాడేరు నియోజకవర్గం ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. అరకు పార్లమెంట్ పరిధిలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన అరకు పార్లమెంట్ స్థాయి సమావేశంలో చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు ఆధ్వర్యంలో పాచిల అప్పారావు టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ చింతపల్లి మండలం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సభకు స్థల పరిశీలన

విశాలాంధ్ర - ఆనందపురం: భీమిలిలో ఈనెల 27వ తేదీన చేపట్టనున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సభకు స్థల పరిశీలన ఆదివారం చేశారు. వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, ప్రాంగణ పరిశీలకులు తలశీల రఘురాం, భీమిలి శాసనసభ్యులు అవంతి శ్రీను, విజయనగరం జెడ్పీటీసీ మజ్జి శ్రీను, పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, జెడ్పీటీసీ వెంకటరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, మండల వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

75వ వార్డులో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - పెదగంట్యాడ: చప్పిడి కుమార్ జ్ఞాపకార్థం ఆయన మిత్ర బృందం "అమ్మా ఫౌండేషన్" సహకారంతో 75వ వార్డు దొమ్మేటి వీధిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. గాజువాక నియోజక వర్గ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ప్రారంభించి స్నేహితులను అభినందించారు. కార్యక్రమంలో 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి, టీడీపీ విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి, దొమ్మేటి అప్పారావు, శ్రీముసిరి శ్రీనివాసరావు, ములకలపల్లి పెంటయ్య, పులి సురేష్ రెడ్డి (బాబీ), దొమ్మేటి పెరుమాళ్, పెద్దాడ సోము నాయుడు, ఊరుకుటి వెంకటరావు, పెద్దలు పాల్గొన్నారు.

పేరుమార్పు

నేను వరుపుల మధుసూధనరావు (పాతపేరు) S/o (Late) వరపుల శ్రీరామమూర్తి నివాసం 2-4D-28/15/1/1, ఫ్లాట్ నెం. LIG-B 148, సెక్టార్ - 6, శివాలయం దగ్గర, MVP కాలనీ, విశాఖపట్నం, ఆంధ్ర ప్రదేశ్ - 530017. నా పేరు మార్పు వరుపుల మధుసూధనరావు (పాతపేరు) నుండి వరపుల మధుసూధనరావు (కొత్త పేరు). ఇక నుండి అన్ని వ్యవహారాలకు నా పేరు వరపుల మధుసూధనరావు (కొత్తపేరు)గా నమోదు చేయగలరు.

పేరుమార్పు

నేను శ్రీ దేవి వరుపుల (పాతపేరు) W/o మధుసూధనరావు వరపుల. నివాసం 2-4D-28/15/1/1, ఫ్లాట్ నెం. LIG-B 148, సెక్టార్ - 6, శివాలయం దగ్గర, MVP కాలనీ, విశాఖపట్నం, ఆంధ్ర ప్రదేశ్ - 530017. నా పేరు మార్పు శ్రీ దేవి వరుపుల (పాతపేరు) నుండి శ్రీదేవి వరపుల (కొత్త పేరు). ఇక నుండి అన్ని వ్యవహారాలకు నా పేరు శ్రీదేవి వరపుల (కొత్తపేరు)గా నమోదుచేయగలరు.

కొణతాల రామకృష్ణ ఎంపీగా పోటీ చేయాలి

తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: రాష్ట్రంలో సీనియర్ నాయకుడిగా ఉన్న కొణతాల రామకృష్ణ జనసేన పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేయాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆకాంక్షించారు. కొణతాల రామకృష్ణ జనసేనలో చేరిక సందర్భంగా అనకాపల్లిలోని పెంటకోట కన్వెన్షన్ హాల్లో అభిమానులతో ఆదివారం.సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొణతాల రామకృష్ణను తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ కలుసుకొని అభినందనలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం రామ్ మాట్లాడుతూ.వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీలోకి ముందుగా చేరిన వారిలో కొణతాల రామకృష్ణ ఒకరు అన్నారు. ఆ తరువాత జగన్ వైఖరి నచ్చకపోవడం తో పార్టీ నుంచి దూరమైన రామకృష్ణ సుదీర్ఘకాలం తటస్థంగా ఉన్నప్పటికీ.. ఎట్టకేలకు జనసేన ద్వారా ప్రజలకు సేవ చేయాలనే ఆకాంక్షను మరింత బలోపేతం చేసుకున్నారన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి వైఖరితో రాబోయే ఎన్నికలలో పోటీ చేసేందుకు కనీసం అభ్యర్థులు కూడా దొరకని పరిస్థితి ఏర్పడుతుందని రామ్ వ్యాఖ్యానించారు. ఇప్పటికే వైసిపి కి చెందిన అనేక మంది సీనియర్ నేతలు రాజీనామా చేసి బయటికి వచ్చారని మరికొద్ది రోజులలో వైసిపి పూర్తిగా ఖాళీ అవుతుందన్నారు. అయితే ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన కొందరు నేతలు వైయస్ జగన్ కు తొత్తులుగా మారి తమ సొంత ప్రాంతాన్నే భ్రష్టు పట్టిస్తున్నారని తీవ్రంగా వ్యాఖ్యానించారు. నిజంగా అటువంటి వారికి చిత్తశుద్ధి ఉంటే కొణతాల రామకృష్ణ బాటలోను, వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ బాటలోనూ వైసిపి నుంచి బయటికి రావాలన్నారు. రాబోయే రోజులలో తెలుగుదేశం - జనసేన కూటమి ఘన విజయం సాధించడం ద్వారా.. వైసిపి భూస్థాపితం అవుతుందన్నారు.

జాతీయ సమైక్యతా శిబిరాలతో ఐక్యత సాధ్యం

విశాలాంధ్ర - మల్కాపురం: భారత రాజ్యాంగ లక్ష్యాలైన ఐక్యతను, సమగ్రతను సాధించడానికి జాతీయ సమైక్యత శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయా దేవి అన్నారు. ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు వారం రోజులపాటు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో హైదరాబాదు వద్దగల మేడ్చల్‌లోని మర్రి లక్ష్మణరెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జరిగిన జాతీయ సమైక్యత శిబిరంలో ఆంధ్ర రాష్ట్ర కంటింజెంట్ లీడర్‌గా పాల్గొని, ఆదివారం నగరానికి చేరుకున్న ఆమె విలేకరులతో మాట్లాడారు. ఈ జాతీయ సమైక్యత శిబిరంలో 12 రాష్ట్రాల నుండి వాలంటీర్లు, ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారని, తాను ఆంధ్రప్రదేశ్‌లోని 11 విశ్వవిద్యాలయాల నుండి ఎంపికైన మహిళా వాలంటీర్లకు కంటింజెంట్ లీడర్‌గా వ్యవహరించానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదర్శించిన సాంస్కృతిక అంశాలు భారత విభిన్న సంస్కృతిని, ఐక్యత ప్రాధాన్యతను తెలియచెప్పాయని అన్నారు. జాతీయ సమైక్యత శిబిరంలో శ్రమదానం, యోగ, ప్రార్థన, సాంస్కృతిక కార్యక్రమాలు, మేధావుల ఉపన్యాసాలు, దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చలు మొదలైన అంశాలను నిర్వహించారని, వాటిలో ఆంధ్రప్రదేశ్ వాలంటీర్లు చురుగ్గా పాల్గొన్నారని అన్నారు. ఈ సందర్భంగా జాతీయ సేవా పథకం హైదరాబాద్ రీజినల్ డైరెక్టర్ ఎం.రామకృష్ణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ పి.అశోక్ రెడ్డి తనను ప్రత్యేకంగా అభినందించారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా అనసూయా దేవి క్యాంప్ సర్టిఫికెట్లను వివిధ విశ్వవిద్యాలయాల వాలంటీర్లకు పంపిణీ చేశారు.

తాడి సమస్యలపై పంచకర్లకు వినతి

విశాలాంధ్ర - పరవాడ; తాడి సమస్యలపై స్థానిక జనసేన నాయకుడు గొల్లవిల్లి అచ్చిబాబు ఆధ్వర్యంలో ఆదివారం పలువురు ఆ పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబుకు వినతి పత్రం అందజేసారు. పెందుర్తి సుజాతనగర్‌లోగల తన నివాసంలో పంచకర్లను కలిసి రాంకీ ల్యాండ్ ఫిల్ విస్తరణ, తాడి తరలింపు తదితర సమస్యలను ఆయనకు వివరించారు. గ్రామాన్ని తరలించకుండా మరో 50 ఎకరాల్లో రాంకీ యాజమాన్యం ల్యాండ్ ఫిల్ విస్తరణ పనులు చేపట్టడానికి సిద్ద మవుతోందని ఆ పనులను అడ్డుకునేలా చూడాలని కోరారు. స్పందించిన పంచకర్ల తాడి గ్రామాన్ని తరలించేంతవరకు రాంకీ యాజమాన్యం ఎటువంటి ల్యాండ్ ఫిల్లింగ్ పనులు చేపట్టినా వాటిని అడ్డుకునేందుకు జనసేన పార్టీ సిద్ధంగా ఉంటుందన్నారు. ఈ నెల 30న పరవాడ తహశీల్దారు కార్యలయంలో జరిగే ప్రజాభిప్రాయ సేకరణకు తాను వస్తానని చెప్పారు. తాడి గ్రామానికి ఈ ప్రభుత్వంలో జరిగే అన్యాయాన్ని తప్పుబట్టారు. ఇకపై తాడి గ్రామ ప్రజల పోరాటానికి జనసేన అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోటూరు సన్యాసినాయుడు, జుత్తుకు మాధవరావు, గొల్లవిల్లి శ్రీను, కోరుకొండ రాము, పప్పల నీలకంతరావు పాల్గొన్నారు.

నేడు ఎంపీడీవో కార్యాలయంలో జాబ్‌మేళా

విశాలాంధ్ర - పరవాడ: స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో ఈ నెల 22తేదీన నిరుద్యోగ యువతకు జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వి.హేమసుందరరావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. విజయవాడకు చెందిన భారత ప్రభుత్వ సంస్థ సీఐపీఈటీ, సింహాద్రి ఎన్టీపీసీ సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ జాబ్‌మేళాలో ఎంపికైన వారికి ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తారన్నారు. ఎన్టీపీసీ సింహాద్రి ప్రభావిత గ్రామాలకు చెందిన యువత జాబ్‌మేళాకు హాజరుకావచ్చన్నారు. పదో తరగతి విద్యార్హత కలిగి 18-35 సంవత్సరాల మధ్య ఉండాలన్నారు. ఇందులో 30 మందిని ఎంపిక చేసి విజయవాడ పోలిమెర్స్ టెక్నాలజీలో 6 నెలల నైపుణ్యాభివృద్ధి శిక్షణనిచ్చి సర్టిఫికెట్‌తో పాటు విశాఖపట్నం, అనంతపురం, హైదరాబాద్, బెంగుళూరు, హోసూర్, చెన్నై తదితర ప్రాంతాలలో ప్రముఖ ప్లాస్టిక్స్ అనుబంధ సంస్థలలో ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. శిక్షణాకాలంలో ఉచిత భోజన, వసతితో పాటు నెలకు రూ.3వేలు స్టైఫండ్ ఇస్తారన్నారు. మరిన్ని వివరాలకు 9398535697 నెబరును సంప్రదిచ వచ్చన్నారు.

చిరుధాన్యాలతో అయోధ్య రామ మందిరం రూపం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: దేశప్రజలంతా శతాబ్దాలుగా ఎదురుచూస్తున్న అయోధ్య రామమందిరం ప్రతిష్ట జరుగుతున్న నేపధ్యంలో విశాఖ నగరానికి చెందిన చిత్రకారుడు మోకా విజయ్ కుమార్ ఒక ప్రత్యేకమైన అంశంతో అయోధ్య రామమందిరం, శ్రీరామచంద్రుడి చిత్రాన్ని తీర్చిదిద్దారు. చిరుధ్యానాలను(మిల్లెట్స్) వినియోగించి వారం రోజులుగా దాదాపు నిత్యం 8 గంటలకు పైగా శ్రమించి ఈ చిత్రాన్ని తీర్చిదిద్దారు. అయోధ్యలోని రామమందిరం నమూనా, శ్రీరామ చంద్రుని రూపాలను ఒకే చిత్రంలో తీర్చిదిద్దారు. సహజత్వం ఉట్టిపడే విధంగా ఈ చిత్రాన్ని ఎంతో కళాత్మకంగా తీర్చిదిద్దారు. 2023ని ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ సిరిధాన్యాల సంవత్సరంగా ప్రకటించింది.దీనిని పురస్కరించుకుని ప్రజల్లో సిరిధాన్యాలపట్ల అవగాహన పెంచాలనే ఉద్దేశంతో విజయ్ కుమార్ పనిచేస్తున్నారు. సామాజిక సందేశాన్ని కళకు జోడిస్తూ విధంగా వివిధ ఉత్సవాలు, పండుగలు, ప్రత్యేక రోజులను ప్రతిబింబిస్తూ అనేక చిత్రాలను చిరుధాన్యాలతో తీర్చిదిద్ది ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఇటీవల విశాఖపట్నం, హైదరాబాద్, న్యూ ఢిల్లీ నగరాలలో జరిగిన జి-20 సదస్సుల్లో సైతం తాను తయారుచేసిన చిరుధాన్యాల చిత్రాలను ప్రదర్శించి, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రముఖుల, నేతల ప్రశంసలు అందుకున్నారు.

ఏయూ కళాశాలల విద్యార్థుల ఆధ్వర్యంలో అభినందన సభ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్రవిశ్వవిద్యాలయం లోని ఆర్ట్స్, ఫార్మసీ, న్యాయ, ఇంజనీరింగ్, మహిళా ఇంజనీరింగ్, సైన్స్ కళాశాలల కు చెందిన విద్యార్థుల ఆధ్వర్యంలో ఏయు ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అభినందన సభ ఘనంగా నిర్వహించారు. ఆయన పునర్నియామకం కావడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం చేసారు. ఆదివారం ఏయూ కె.వి గోపాల స్వామి ఆరుబయలు రంగస్థలంలో జరిగిన ఈ ఆత్మీయ వేడుకల్లో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని గత నాలుగు సంవత్సరాల కాలంలో తమ కళాశాల పరిధిలో, విభాగాలలో, హాస్టల్స్ లో చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఆచార్య ప్రసాద రెడ్డి రెండవ పర్యాయం వీసీగా రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య జి.శశిభూషణ రావు, టి.శోభశ్రీ, ఎస్.కె భట్టి, టి.శోభశ్రీ, ఏ. నరసింహ రావు, కె.శ్రీనివాస రావు, వి.విజయలక్ష్మి, అకడమిక్ డీన్ ఆచార్య ఎస్.కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల అక్రమ అరెస్టులను ఖండించండి

విశాలాంధ్ర - పాడేరు: రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలు పరిష్కరించకుండా వివిధ రూపాల్లో దీక్షలు నిరవధిక సమ్మెలు చేస్తున్న అంగన్వాడీలను అక్రమ అరెస్టులు నోటీసులు ఇచ్చి భయభ్రాంతులకు గురించి చేయడం సరైన పద్ధతి కాదని అల్లూరి సీతారామరాజు జిల్లా సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్.సుందర్ రావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం చేయాలని 41వ దీక్షలో భాగంగా నిన్న విజయవాడ రాష్ట్ర కేంద్రంలో జరిగినటువంటి నిరవధిక నిరాహార దీక్ష భగ్నం చేస్తున్న పరిష్కారం చేయాలని చలో విజయవాడ కార్యక్రమానికి బయలుదేరి వెళుతున్నటువంటి అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి వి.భాగ్యలక్ష్మిని పోలీసులు నిర్బంధించి వివిధ మండలాల్లో కూడా ఉన్నటువంటి కార్మికులను అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఇది వైసిపి జగన్మోహన్ రెడ్డి దుర్మార్గం మైన చర్య అని అన్నారు. సమస్యల పరిష్కరించకపోగా అనేక రూపాల్లో హెచ్చరికలు జారీ చేస్తూ, నిర్బంధలు ప్రయోగిస్తూ అక్రమాలు అరెస్టులు చేయడం దుర్మార్గం అన్నారు. సమస్య పరిష్కరించకపోతే కచ్చితంగా ప్రభుత్వని గద్దె దింపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య బాల రాముని ప్రాణప్రతిష్ఠ సందర్భంగా భారీ ఊరేగింపు

విశాలాంధ్ర - విశాఖపట్నం: సోమవారం అయోధ్యలో బాల రాముని (రామ్ లల్లా) విగ్రహ ప్రాణ ప్రతిష్ట నిర్వహణ సందర్భంగా ఆర్కె స్టోర్స్ ఆధ్వర్యంలో నగరంలోని గాజువాకలో భారీ ర్యాలీ నిర్వహించారు. అయోధ్యలో రాములల్లా ప్రతిష్ట అనేది భారతీయులు ప్రతి ఒక్కరు గర్వించదగిన పరమ పవిత్ర దినోత్సవమని గాజువాక లోని ఆర్. కె. స్టోర్స్ దినేష్ మోదీ అన్నారు. సోమవారం ప్రజలందరూ గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి పిల్లలు భక్తిశ్రద్ధలతో దీపారాధన చేయాలని పిలుపునిచ్చారు. సోమవారం శ్రీకాకుళం జిల్లాలో కూడా ఈ తరహా ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ భారీ ఊరేగింపు లో 2000 మందికి పైగా పాల్గొని జై శ్రీరామ్...... జై జై శ్రీరామ్ అంటూ బాల రాముని రాకను స్వాగతిస్తూ భక్తి పారవశ్యంతో చేసిన నినాదాలతో పరిసరాలు మార్మోగాయి. భక్తిశ్రద్ధలతో కార్యక్రమం జరిపినందుకు నిర్వాహకులను స్థానికులు ప్రశంసించారు.

బీఈడీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆధ్వర్యంలో సత్కారం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్రవిశ్వ విద్యాలయం ఉపకులపతిగా ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి పునర్నియామకం కావడం పట్ల ఏయూ పరిధిలోని బిఈడి కళాశాలల అసోసియేషన్ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఏయూ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డిని కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బిఈడి కళాశాల యాజమాన్యాలు, ప్రిన్సిపాల్స్ తరపున వీరు వీసీకి అభినందనలు తెలిపారు. ఏయూని మరింత అభివృద్ధి చేయడానికి మరొకసారి అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రైవేటు బిఈడి కళాశాలల అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ మోహన్, ఉపాధ్యక్షులు డాక్టర్ అప్పలనాయుడు, కార్యవర్గ సభ్యులు, ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

రేలా పండగ నిర్వాహక కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర - చింతూరు: అల్లూరి సీతా రామరాజు జిల్లా చింతూరు మండలంలో ఆదివారం ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఎస్ఎంఎస్ హాస్టల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా చింతూరు డివిజన్ అధ్యక్షులు కారం రవి మాట్లాడుతూ ఫిబ్రవరి 9, 10, 11న జరిగే జాతీయస్థాయి రేల పండగ విజయవంతం చేయాలని రేల పండగను వీక్షించే సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ఆదివాసులకు అన్ని విధాలుగా సౌకర్యం కల్పించాలని రేల పండగ నిర్వహణ కమిటీ ఎన్నిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ జాతీయ ప్రధాన కార్యదర్శి సున్నం వెంకటరమణ రేల పండగ స్టేజిని పరిశీలిస్తూ రేల పండగ పనులు వేగవంతం చేయాలని ఆదివాసి నాయకులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సున్నం వెంకటేశ్వర్లు, అడ్వకేట్ మడివి రవితేజ, ఆదివాసి టీచర్ అసోసియేషన్ కారం చంద్రావు, పూణెం బాబురావు, బాబు శ్రీను, ఆదివాసి ఉద్యోగ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూసం శ్రీను, ఆదివాసి సంక్షేమ పరిషత్తు చింతూరు డివిజన్ నాయకులు మినప నాగేశ్వరావు, మల్లం ఆనంద్, కారం కన్నారావు, మీడియం రమణమ్మ, కూర నారాయణ, సరియం రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యం

గెడ్డలో ప్రత్యక్షమైన ఆధార్ కార్డులు



విశాలాంధ్ర - హుకుంపేట: పోస్టల్ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్య వైఖరి కారణంగా లబ్ధిదారులకు చేరవలసిన ఆధార్ కార్డులు గెడ్డలో ప్రత్యక్ష మయ్యాయి. దీనికి సంబంధించిన వివరాలు విధంగా ఉన్నాయి. కొత్తగా ఏర్పడిన అల్లూరి సీతారామరాజు జిల్లా మీద ఇటీవలే నమోదైన ఆధార్ కార్డులు ఆదివారం రాళ్లగెడ్డ వద్ద ప్రత్యక్షమయ్యాయి. గెడ్డ వైపు బహిర్భూమికి వెళ్లిన వాలంటీర్ హరి గెడ్డ మధ్యలో పారబోసిన ఆధార్ కార్డులను కొంతమంది సహాయంతో బయటకు తీసి కొన్ని ఆధార్ కార్డులు గుర్తించి వివరాలు చూడగా కొన్ని హుకుంపేట పంచాయతీకి చెందినవి ఉన్నాయి. దిగుడు పుట్టు గ్రామం డి.చింతలవీధి గ్రామానికి చెందినవిగా గుర్తించారు. మరికొన్ని ఆధార్ కార్డులు గెడ్డలో కొట్టుకొని పోగా కొన్ని మాత్రమే సేకరిం చారు. లబ్ధిదారులకు చేరవలసిన ఆధార్ కార్డులు పోస్టల్ ద్వారా అందవలసి ఉండగా గెడ్డలో ప్రత్యక్షమవడంపై పోస్టల్ సిబ్బంది విధులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తున్నారో అర్థమవుతుంది. తమ ఆధార్ కార్డులు ఎప్పుడు వస్తాయా అని ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు

రహదారి సౌకర్యం లేక ఇక్కట్లు

విశాలాంధ్ర - అనంతగిరి: ప్రభుత్వం పాడేరు కనెక్టివిటీ ప్రాజెక్టు పథకం కింద 11 మండలాల ఏజెన్సీ మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించేందుకు కోట్లాది రూపాయల నిధులు కేటాయించినట్లు వాగ్దానాలు, పత్రిక ప్రకటనలు తప్ప ఆచరణలో అమలు కావడం లేదు. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం మారుమూల పిన్నకోట కివర్ల, జీనబడు, పెద్దకోట, పిన్నకోట పంచాయతీ పరిధి పీవీటీజీ గ్రామాలకు నేటికీ కనీస రోడ్డు మార్గ సౌకర్యం లేకపోవడంతో గర్భిణీలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు అనేక ఇక్కట్లకు గురవుతున్నారు. పిన్నకోట పంచాయతీ పరిధి రాచకిలం కొండా శివారు గ్రామానికి చెందిన సూకురు చిన్నలమ్మ (33) గర్భిణీ ఆదివారం ఉదయం పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు ఎటువంటి రోడ్డు మార్గ సౌకర్యం లేకపోవడంతో వైద్య సేవల కోసం దుప్పటి లో డోలి కట్టి ఆసుపత్రికి తరలించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు సౌకర్యం కల్పించాలని పలువురు కోరుతున్నారు.

ఆదివాసీ హక్కులను కాపాడుకునేందుకే భారత్ ఆదివాసి పార్టీ

విశాలాంధ్ర - జీకే వీధి: ఆదివాసీ జెండా ఎజెండా భారత్ ఆదివాసి పార్టీ. ఆంధ్రప్రదేశ్‌లో భారత్ ఆదివాసీ పార్టీ ఏర్పడబోతుంది. ఆదివాసీ హక్కులు, చట్టాలు, జీవోలు, ఆదివాసీ సంస్కృతీ, సాంప్రదాయాలు, ఆర్థిక, సామాజిక, రాజకీయాలను కాపాడుకోవడానికి ఒక రాజకీయ వేదిక అవసరమని భారత్ ఆదివాసీ పార్టీ ఏర్పాటు చేయడం జరిగింది. గత కొన్నేళ్ళ నుండి ఆదివాసీ హక్కులు,చట్టాల అమలు కోసం పోరాడుతున్న ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ నాయకులు జాతీయ స్థాయిలో సంబంధాలు కొనసాగుతున్నాయి.

భారత్ ఆదివాసి పార్టీ జాతీయ కేంద్రంగా రాజస్థాన్‌లో 2023 సెప్టెంబర్ 10వ తారీఖునా ఏర్పడింది. 2023 నవంబర్‌లో రాజస్థాన్,మధ్యప్రదేశ్ అసెంబ్లీలకు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాజస్థాన్ నుండి ముగ్గురు ఎమ్మెల్యేలుగా, మధ్యప్రదేశ్ నుండి ఒకరు ఎమ్మెల్యేగా గెలిపొందారు. రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, చత్తీష్ ఘడ్, జార్ఖండ్, మహారాష్ట్ర, తెలంగాణ, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్‌తో పాటు మిగతా రాష్ట్రాల ఆదివాసీలతో సంబంధాలు కొనసాగిస్తూ ఆదివాసీల సమస్యల మీద పోరాడుతూ, దేశంలో ఏ ఆదివాసీకి సమస్య వచ్చిన ఆదివాసీలంతా ప్రతిస్పందించే విధంగా బంధాలు బలపడుతున్నాయి. ఆదివాసీలలో కొందరు రాజకీయ నాయకులు బానిసలుగా బ్రతుకుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో బోయవాల్మీకులను గిరిజన జాబితాలో కలుపుతామని అసెంబ్లీలో తీర్మాణం చేసినా వ్యతిరేఖించని ఎమ్మెల్యేలు, ఏ పార్టీలైతే బోయ వాల్మీకిలను గిరిజన జాబితాలో కలపాలనుకొంటున్నారో, ఏ పార్టీ హయాంలో జీఓ. 3 పోయిందో ఆ పార్టీలకు కట్టుబానిసలుగా మారిపోయారు. విద్యావంతులై కూడా సిగ్గు శరం లేకుండా టిక్కెట్ల కోసం పోట్లాడుకొంటున్న సమయంలో ఆదివాసీల రక్తంతో ఏర్పాటు చేయబడిన పార్టీ భారత్ ఆదివాసీ పార్టీ అని,భారత్ ఆదివాసి పార్టీ ఆదివాసీల బ్రతుకుల్లో మార్పు రావాలని,ఆదివాసీలకు స్వయంపాలనాధికారం ఉండాలని, ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలు సక్రమంగా అమలు కావాలని విజ్ఞప్తి చేస్తుంది.

నేడు మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర - అనంతగిరి: సర్పంచ్ సోమ్మేల రూతు ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్థానిక సచివాలయం వద్ద విజయనగరం తిరుమల ఆస్పత్రికు చెందిన గుర్తింపు పొందిన వైద్య నిపుణులచే రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఇందులో బిపి, జీఆర్, బిఎస్, ఈసీజీ, కార్డీలయాజి, జనరల్ సర్జరీ, వంటి వ్యాధులకు వైద్యులు పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్.నాగులు పాల్గొన్నారు.

మ్యాజిక్ యూనియన్ ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం విఆర్ పురంలో గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయిన మ్యాజిక్ డ్రైవర్ ముత్యాల నాగేంద్ర (ఘూటు) కుటుంబానికి టాటా మ్యాజిక్ యూనియన్ తరపున ఆదివారం బాధిత కుటుంబానికి 5000 రూపాయలు హార్దిక సహాయం అందజేశారు. అనంతరం సుందర్ ప్రసాద్ అతనికి 1500 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో టాటా మ్యాజిక్ యూనియన్ సభ్యులందరూ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ ఎన్నిక

విశాలాంధ్ర - గాజువాక :ఉక్కు తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం 2024 ు 2026 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యింది . చీఫ్ అడ్వైజర్ గా ఎస్.వీరేశం, గౌరవ అధ్యక్షులుగా ఎం కె.వి.ఆర్ మోహన్ రావు, అధ్యక్షునిగా ఎస్.కుమారస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు గా జి.మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా జి.ఆనంద్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా టి.ప్రభాకర్, సంయుక్త కార్యదర్శులుగా టి.కనక రాజు, కోశాధికారిగా ఎన్.నర్సింగరావు , ఏ. తిరుపతి నాయక్‌తో పాటు మరో 20 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

ప్రధానమంత్రి పే పరీక్షకు అనిల్

విశాలాంధ్ర - చీడికాడ: ప్రధానమంత్రి పే పరీక్ష కార్యక్రమానికి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి కొంచా అనిల్ కుమార్ ఎంపికయ్యారని ఎంఈఓలు బొంజుబాబు, బివి

రమణ అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని ఇద్దరు విద్యార్థులు ఎంపిక కాగా వాళ్ళలో అనిల్ కుమార్ ఉండడం చెప్పుకోదగ్గ విషయం అన్నారు. విద్యాశాఖధికారిణి లక్ష్మమ్మ, ఉపాధ్యాయులు స్నేహితులు అతనని అభినందించారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలో తర్లువాడ నగరపాలెంలో భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 18 లక్షలు రూపాయలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టామని తర్లువాడ సర్పంచ్ బి.ఆర్.బి నాయుడు తెలిపారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, వైస్ సర్పంచ్ పిల్ల సూరిబాబు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

జనసేనతో కలిసి పని చేస్తా : మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : జనసేన తోనే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందని అందుకే తాను ఇకపై జనసేనతో కలిసి పనిచేస్తానని మాజీమంత్రి కొణతాల రామకృష్ణ అన్నారు. స్థానిక అనకాపల్లి పెంటకోట కన్వెన్షన్ హాలులో ఆదివారం నిర్వహించిన కొణతాల ఆత్మీయుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను కలిసి ఉత్తరాంధ్ర అభివృద్ధికి చర్చించామని, పవన్ పట్టుదలతో ఒక మాట అంటే ఏ స్థాయి అయినా వెళతారని,రాక్షసుల పాలనతో రాష్ట్రం విచ్ఛిన్నమౌవుతుందని,పోరాట ప్రతిమతోనే రాష్ట్రాన్ని కాపాడుకోవాలని అన్నారు. రాష్ట్రంలో నేడు వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్నాయని, ఆర్థిక వ్యవస్థ దివాలా దిశగా దిగజారుతోంది అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో కూడా ఇంత క్షోభ చూడలేదని అన్నారు. వ్యవసాయం కుదేలు అవుతుందని ఉత్తరాంధ్రలో 30 లక్షల ఎకరాల సాగు భూమి ఉన్నా కేవలం 8 లక్షల ఎకరాలు మాత్రమే సాగు అవుతుందని, గోదావరి జలాలు వంశధార వరకు అనుసంధానం వంటి నదుల అనుసంధానం చేయడమే సుజల స్రవంతి పథకం అని దానిని పూర్తిగా ఈ ప్రభుత్వం విస్మరించారన్నారు.ప్రత్యేక రైల్వే జోన్, రాష్ట్ర విభజన హామీల సాధన కై కేంద్ర ప్రభుత్వంతో ఉద్యమానికైనా కలిసి పోరాడదాం అని పవన్ చెప్పారని అన్నారు. మూడు రాజధానుల ప్రకటనతోనే రాష్ట్రం నవ్వులపాలైందని, విశాఖ స్టీల్ ప్లాంటే మా రాజధాని, మాకు మరో రాజధాని అవసరం లేదని విశాఖ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు గా సాధించుకున్న స్టీల్ ప్లాంట్ ను అధికార పార్టీ నేతల నిర్లక్ష్యం వలనే కేంద్రం ప్రైవేట్ పరం చేస్తుందని అన్నారు. తండ్రికి మించిన తనయుడు అవుతాడు అనుకొని ఒక్క ఛాన్స్ పేరుతో ఓట్లేసి గెలిపించిన ప్రజలకు జగన్ చుక్కలు చూపించారని, మరోసారి ఆయనను ప్రజలు నమ్మరని అన్నారు. రాష్ట్రంలో పాలనను ప్రజలు గమనిస్తున్నారని, ఇంత ఘోరంగా మునుపెన్నడూ లేదని అన్నారు.ఉద్యమం చేసే స్వేచ్ఛ జగన్ పార్టీలో లేదని, నాయకులకు మాట్లాడే స్వేచ్ఛ లేనప్పుడు నాయకత్వం ఎలా మెరుగు పడుతుందని, కూలీలు గానే ఉన్నారని అన్నారు. నాడు ఆ పార్టీ కండువా అందుకే వద్దనుకుని రాజకీయాలకు దూరంగా ఉన్నానని, పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ కూడా ఉద్యమాల తోనైనా రాష్ట్రాన్ని రాక్షస పాలన నుంచి కాపాడాలని చూస్తుందని, అందుకే జనసేనతో కలిసి పనిచేసేందుకు సిద్ధం అయ్యానని అన్నారు. జనసేనతో కలిసి పని చేస్తానని చెప్పడం తప్ప ఆ పార్టీ నుంచి పోటీ చేస్తానని చెప్పకపోవడం విశేషం.

గిరిజనుల ప్రాణాలతో వైద్యారోగ్య శాఖ చెలగాటం

విశాలాంధ్ర - చింతపల్లి : మాతా శిశు మరణాలు లేకుండా చూడడమే లక్ష్యంగా మన్యంలో ఆరోగ్య సేవలు మెరుగు పరచాలనే సదుద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చించి అనేక ఆరోగ్య పథకాలకు రూప కల్పన చేసి అమలు చేస్తుంటే మన్యంలో పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది ఆ లక్ష్యానికి తూట్లు పొడుస్తున్నారు. మన్య ప్రాంతంలో తరత రాలుగా కనీస మౌలిక సదుపాయాలు లేక అత్యవసర పరిస్థితుల్లో గర్భిణీలు, వ్యాధిగ్రస్తులను అతి కష్టం మీద డోలీ మోతతో సమీప ఆసుపత్రులకు తరలించిన సందర్భాలు అనేకం. ఇటువంటి పరిస్థితులను అధిగమించాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతీ పీ హెచ్ సీ లో కనీసం ఇద్దరు వైద్యులు ఉండాలని సంకల్పించి ఆ విధంగా నియామకాలు చేసినప్పటికీ మన్యంలో పని చేసే పలువురు వైద్యులు సకాలంలో స్పందించని కారణంగా సమస్యలు తలెత్తుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ మధ్య కాలంలో మండలంలో చోటు చేసుకున్న పలు సంఘటనలే ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణగా చెప్పవచ్చు. ఇటీవల కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బూరుగు బయలు, జోహారు గ్రామాలకు చెందిన ఇరువురు గర్భిణీ లు ప్రసవ వేదనతో ఆసుపత్రికి వచ్చిన సందర్భంలో అక్కడ వైద్య సేవలు అందించవలసిన ఇరువురు వైద్యుల లో ఆ రోజు ఒక్క వైద్యాధికారి కూడా అందుబాటులో లేక పోవడం, ఆ సమయంలో ఒక్క ఏ ఎన్ ఎం తప్ప మిగిలిన సిబ్బంది కూడా విధులలో కనిపించక పోవడం గమనార్హం. వైద్యులు ఎక్కడకు వెళ్లారని గర్భిణీ ల కుటుంబ సభ్యులు అడిగితే పొంతన లేని సమాధానాలు చెప్పిన ఏ ఎన్ ఎం అత్యవసరమైతే తానే ప్రసవం చేసేస్తానని చెప్పడం గర్భిణీ ల కుటుంబ సభ్యులను విస్మయానికి గురి చేసింది. ఈ విషయమై సంభందిత ఉన్నతాధికారిని వివరణ కోరగా ఆ సమయంలో విధులలో లేని వైద్యులు, వైద్య సిబ్బంది పై శాఖా పరమైన చర్యలు తీసుకుంటానని చెప్పి నేటికీ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. క్రింది స్థాయి సిబ్బంది అనివార్య కారణాల వల్ల విధులకు కాస్త ఆలస్యం అయితే వెంటనే మెమో లిచ్చి ఇబ్బంది పెట్టే ఉన్నతాధికారులు ఇటువంటి సంఘటన ల నేపథ్యంలో వైద్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోక పోవడానికి కారణాలు ఏమిటో సంబంధిత ఉన్నతాదికారులకే తెలియాలి.

స్టీల్ సీఐటీయూ ఆఫీస్‌లో లెనిన్ శత వర్ధంతి సభ

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : ప్రపంచ మానవాళి భవిష్యత్తూ కు మార్గం చూపిన మహా నేత కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి సభ స్టీల్ సీఐటీయూ ఆఫీస్ లో ఘనంగా అదివారం నిర్వహించారు. సిపిఎం పార్టీ స్టీల్ జోన్ కమిటీ నాయకులు కామ్రేడ్ నమ్మి రమణ అధ్యక్షతన జరిగిన ఈ సభ లో ముందుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు లెనిన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ డిసిహెచ్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్ల మార్క్స్ కార్మిక వర్గ విముక్తికి మార్చశాన్ని రచిస్తే దాన్ని ఆచరించి రష్యాలో కార్మిక వర్గ రాజ్యాన్ని స్థాపించిన ఘనతల్లికే దక్కుతుందన్నారు ఈ దోపిడీ సమాజంలో ఉన్నంతవరకు కార్మికులు వ్యాధులు రైతాంగం అందరూ దోపిడి కులగుతుంటారని దోపిడీ లేని సమాచార నిర్మించుకోవడమే కార్మిక వర్గ లక్ష్యమని దీనికి కార్మిక వర్గమే నాయకత్వం వహించి దోపిడీ లేని కార్మిక రాజ్యాన్ని సాధించుకోవాలని అదే లేనిది అన్నారు నేడు పెట్టుబడిదారులు కార్మిక వర్గాన్ని దోచుకునేందుకు ప్రభుత్వాల సహకారంతో చట్టాలను మార్చేస్తున్నారు అధిక లాభాలు పొందడం కోసం జీతాలు తగ్గించడం కార్మికుల సంఖ్య తగ్గించడం అంటే విధానాలకు పాల్పడు తున్నారని దీనికి వ్యతిరేకంగా పోరాడి కాలువ హక్కులను కాపాడుకోవడం ద్వారా ఈ ప్రభుత్వాలను మార్చి కార్మిక రాజ్యాన్ని సాధించుకోవాలని సిఐటియు ప్రధాన కార్యదర్శి అన్నారు సిపిఎం స్టీల్చే నాయకులు కార్యదర్శి శ్రీనివాస్ రాజు మాట్లాడుతూ ఐక్య పోరాటాలకు దెబ్బతీసేందుకు ఐక్యంగా ఉన్న ప్రజలను చీల్చి దోపిడీ చేసేందుకు పాతాళ పేరుతో కులాల పేరుతో ప్రాంతాలు పేరుతో విభజించి పాలిస్తున్నారు ఐక్యమవాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ రంగాన్ని కాజేసి పెట్టుబడుతారు లాభపడాలని చూస్తున్నారని ప్రభుత్వం దాన్ని కాపాడుకోవడం ద్వారా దేశ ఆర్థిక సౌలభ్యాన్ని రక్షించుకోవాలని అందులో భాగంగానే విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ అమ్మకానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పార్టీ నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

స్వామి దర్శనానికి భక్తులు తరలిరండి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారారాజుజిల్లా రెండవ భద్రాద్రిగా పేరు గాంచిన మండలంలోని శ్రీరామగిరి గ్రామం లో వెలసియున్న శ్రీ సుందర సీతా రామచంద్ర స్వామి వారి దర్శనానికి అయోధ్య రామమందిరం శ్రీరాముని విగ్రహ ప్రాణప్రతిష్టను పురస్కరించుకొని నేడు భక్తులందరూ తరలిరావాలని ఆలయ కార్యనిర్వహణాధికారి లక్ష్మీ కుమార్ కోరారు. ఆలయ కమిటీ దేవాదాయ శాఖ అధికారులు అధ్వర్యంలో శ్రీరామగిరి రామాలయంలోమధ్యాహ్నం 12. గంటల 8, నిమిషములకు శ్రీరామస్తోత్రం పారాయణం దీపాలంకరణ కార్యక్రమములు గుట్టపై ఆలయంలో జరుగునని స్వామీ వారికి ప్రత్యేక పూజలుఅర్చకులు సౌమిత్రి పురుషోత్తమా చార్యులువేద మంత్రాలతో ఆలయంలో నిర్వహించదని. భక్తులు తరలివచ్చి పూజలు నిర్వహించి స్వామి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రేవు బాలరాజు ధర్మకర్త మండలి కమిటీ సభ్యులు ఆలయ సిబ్బంది శ్రీరామగిరి గ్రామపుర ప్రముఖులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సహాయం

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ 92వ వార్డు వెంకటాపురం రామాలయం దగ్గర ఇ.వి. రమణ గారి ఆర్థిక సహా యంతో జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు ఇటీవల ప్రమా దానికి గురైన బలిరెడ్డి శివ కుటుంబానికి, ఇటీవల మరణించిన ఉప్పిలి కొండయ్య, గంధం రాము కుటుంబాలకు బియ్యం, కిరాణా, నిత్యవసర వస్తువులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో గొంతెన నాగరాజు, బలిజి అప్పలనాయుడు, అభిరామ్, సురేష్, గోపి, బాలు, జగదీష్, మద్ది రమణ, నానాజీ, ఆర్పీలు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైయస్సార్ ఆసరా సంబరాలు

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 95వ వార్డు గవరపాలెం, లక్ష్మీపురం, పొర్లుపాలెం, వరలక్ష్మినగర్, వేపగుంట ఎస్సీ,బీసీ కోల నీలలో నాలుగో విడత వై.యస్.ఆర్ ఆసరా సంబ రాలు వేడుకగా జరిగాయి. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గవరపాలెం, లక్ష్మీపురం, పొర్లుపాలెం, వరలక్ష్మినగర్, వేపగుంట ఎస్సీ,బీసీ కోలనిలలో గల వైయస్సార్ ఆసరా 131 గ్రూపులకు గత నాలుగు సంవత్సరాలలో అక్క చెల్లెమ్మల ఆకౌంట్లోకి నేరుగా సుమారు 3. 75 కోట్ల రూపాయలు జమ చేసిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. జనవరి 23న సీఎం జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి నాలుగో విడత ఆసరా మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాలోకి జమ చేస్తున్న నేపథ్యంలో ఆసరా అక్క చెల్లమ్మలు హర్షద్వానాలతో థాంక్యూ సీఎం సార్ అని ప్లకార్డ్ లు పట్టుకొని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ సీవో కనకరత్నం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాపర్తి మాధవరావు, పెదగాడి చిన్నారావు, కుంచా భార్గవ్, పులమరశెట్టి లక్ష్మణ్, కాళ్ళ సురేష్, పీడీవీ.ప్రసాద్, పెంటకోట శంకర్, చిట్టిబోయిన అప్పలరాజు, పరవాడ నర్సింగరావు, బొడ్డు దేముడుబాబు తదితరులు పాల్గొన్నారు,

జాక్సాకు అభినందనలు తెలిపిన భీమిలి కేజీబీవీ

విశాలాంధ్ర - భీమిలి : జపాన్ అంతరిక్ష పరిశోధనా సంస్థ (జాక్సా) దిగ్విజయంగా లూనార్ ల్యాండర్ ను చంద్రుని ఉపరితలంపై దించి భారత్ సరసన చేరిందని భీమిలి కేజిబివి పాఠశాల ప్రిన్సిపాల్ గంగా కుమారి ఒక ప్రకటనలో తెలియజేసారు.ప్రపంచంలోనే జాబిల్లిపై హ్యూమ నౌకను సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన దేశంగా భారత్ నాలుగవ స్థానం లో ఉండగా, ఇప్పుడు జపాన్ కూడా జాబిల్లి పై సాఫ్ట్ ల్యాండింగ్ చేసి ప్రపంచంలోనే ఐదో దేశంగా నిలిచిందని ఆమే తెలియజేసారు. ఈ సందర్భంగా భీమిలిలో విద్యార్థులతో జాక్సా సంస్థకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. స్మార్ట్ ల్యాండర్ ఫర్ ఇన్వెస్టిగేషన్ మూన్ స్లిమ్ అనే ఈ తేలికపాటి హ్యూమ నౌక శుక్రవారం రాత్రి 8:50కి జాబిల్లిపై దిగిందని, గత ఏడాది సెప్టెంబర్ లో స్లిమ్ నింగిలోకి పయనమయిందని అన్నారు. ఈ ప్రయోగం ద్వారా సరికొత్త ల్యాండింగ్ పరిజ్ఞానాన్ని జపాన్ పరీక్షిస్తుంది. ఈ ప్రయోగం విజయవంతం అయ్యిందని భీమునిపట్నం కస్తూరీబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులు, సమగ్ర శిక్షా అడిషనల్ ప్రోజెక్ట్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ రావు, జిసిడిఓ కలీషా బేగం, విద్యాలయం ప్రిన్సిపాల్ కుమారి గంగ, సిబ్బంది జపాన్ శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

అభివృద్ధి చెందిన భారత్ అందరి సంకల్పం కావాలి

బీజేపీ కన్వీనర్ గొర్లె రామనాయుడు

విశాలాంధ్ర - పెందుర్తి : అభివృద్ధి చెందిన భారత్ ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పమని అదే మనందరి సంకల్పం కావాలని భారతీయ జనతా పార్టీ పెందుర్తి నియోజకవర్గం కన్వీనర్ గొర్లె రామునాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు. సబ్బవరం మండలం మొగలి పురం గ్రామంలో ఆదివారం నిర్వహించిన భారత సంకల్పయాత్రలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుటుంబాలన్నీ ఎవరికి మట్టుకు వారు అభివృద్ధి చెందినప్పుడే యావత్ దేశం అభివృద్ధి చెందు తుందని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే దేశంలోని అన్ని గ్రామాలలోనూ వైద్యశాలలు, విద్యాలయాలు, రైతు కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు తదితర వసతులు ఏర్పాటు చేయడంతో పాటు పేదలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 480 రకాల సంక్షేమ పథకాల అమలు చేస్తోందని రాము నాయుడు వెల్లడించారు. పుట్టిన నాటి నుండి జీవిత చరమాంకం వరకు ప్రజలందరికీ సాయమందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి యువకుడికి ఉపాధి కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా శిక్షణ ఇచ్చి ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నారని చెప్పారు. కరోనా మహమ్మారి నుండి ప్రపంచ దేశాలను ఆదుకున్న ఘనత మోడీ ప్రభుత్వానికి దక్కిందని రామునాయుడు తెలియజేశారు. అంతకుముందు మాట్లాడిన బిజెపి బీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కంచిపాటి సన్యాసిరావు, మండల బిజెపి అధ్యక్షుడు గొంప నర్సింహరావులు మాట్లాడుతూ 2047 నాటికి సంపన్న దేశంగా భారత్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో మోడీ ప్రభుత్వం పాలన సాగిస్తుందని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మూడు పూటలా తిండి నివాసం ఏర్పాటుతోపాటు మౌలిక వసతులు కల్పినకు పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. ఆ గ్రామానికి చెందిన నానాజీ మాట్లాడుతూ వర్గాలు కులాలు పార్టీలు కాకుండా సమాజాన్ని ఎవరు అభివృద్ధి చేయగలరో గుర్తించి, వారికే మద్దతు తెలపాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు అప్పారావు, దేవుడు బాబు పాల్గొన్నారు. ఆయా శాఖల అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించి వాటిని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు.

అంగన్వాడీలపై నిర్బంధం ఆపాలి...జీతాలు పెంచాలి....

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : గత 41 రోజుల నుంచి అంగన్వాడీలు వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని కోరుతూ నిరవధిక సమ్మె చేస్తున్నారు. అయినా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వీరి జీతాలు పెంచకుండా వీరిపై నిర్బంధం ప్రయోగిస్తుంది. విధుల నుండి తొలగిస్తామని షోకాజు నోటీసులు పంపించింది. ఇప్పుడు టెర్మినేషన్ లెటర్స్ కూడా సిద్ధం చేశామని, కొత్తవారిని విధుల్లో చేర్చుకుంటామని బెదిరింపులుకు పాల్పడుతుంది. వీటిపై అంగన్వాడీలు మా సమస్యలు 'జగనన్నకు చెబుదాం' అంటూ రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాలు సేకరించి వీటిని విజయవాడలో జగన్మోహన్ రెడ్డికి అందజేయాలని నిర్ణయించారు. వీరు విజయవాడ వెళ్లకుండా ఎక్కడకక్కడ పోలీసులతోనూ, సచివాలయ సిబ్బందితోనూ అరెస్టులు చేయించి పోలీస్ స్టేషన్లకు తరలించి నిర్బంధిస్తున్నారు. విజయవాడకు బయలుదేరుతున్న వారందరినీ ముందస్తు అరెస్టులు చేయడం, మార్గమధ్యంలో వాహనాల నుంచి దించి వేయడం చేస్తున్నది. ఇటువంటి చర్యలను వెంటనే ఆపాలని ఏఐటీయూసీ, సిఐటియు నేతలు మండిపడుతున్నారు. తక్షణమే అంగన్వాడీలకు జగనన్న ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ కంటే అదనంగా వెయ్యి రూపాయలు జీతం పెంచుతూ జీతాలు చెల్లించాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. అంగన్వాడీలను నిర్బంధించి అరెస్టులు చేసి విజయవాడకు రాకుండా అడ్డుకోవాలని చూస్తే ప్రభుత్వం దానికి తగిన మూల్యం చెల్లించుకోవలసి ఉంటుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం లేనిపోని భేషజాలకు పోకుండా 1 లక్షా పది వేలమంది మహిళా కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి.

గాడి తప్పిన విద్యా వ్యవస్థపై చర్చ గోష్టి...

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : జన చైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీ ఉదయం 10 గంటలకు విశాఖపట్నం ద్వారకా నగర్ లో గల పౌర గ్రంథాలయంలో గాడి తప్పిన విద్యావ్యవస్థ పై చర్చా గోష్టిని నిర్వహిస్తున్నట్లు జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ చర్చా గోష్టిలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషనర్ పూర్వ ఇంచార్జ్ చైర్మన్ ప్రొఫెసర్ కె.ఎస్.చలం, ప్రముఖ రాజనీతి శాస్త్ర ఆచార్యులు పూర్వ రెక్టార్ ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎ.ప్రసన్నకుమార్, ఆదికవి నన్నయ యూనివర్సిటీ పూర్వ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.నిరూప రాణి, గీతం యూనివర్సిటీ పూర్వ ప్రొ వైస్ ఛాన్సలర్ డి. హరి నారాయణ, మాజీ శాసనమండలి సభ్యులు పి.వి.ఎన్.మాధవ్, ఆంధ్ర యూనివర్సిటీ పూర్వ రిజిస్ట్రార్ వి.ఉమామహేశ్వరరావు, ఆంధ్ర యూనివర్సిటీ దూర విద్యా కేంద్రం పూర్వ సంచాలకులు ప్రొఫెసర్ పి. హరి ప్రకాష్, ఆంధ్ర యూనివర్సిటీ మానవ వనరుల నిర్వహణ పూర్వ ఆచార్యులు ప్రొఫెసర్ కె.జాన్ తదితరులు ప్రసంగిస్తారని తెలిపారు . ప్రాథమిక విద్యలో అస్తవ్యస్త నిర్ణయాలు ఫలితంగా దాదాపు 7 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుండి ప్రైవేటు పాఠశాలలకు గత 56 నెలలుగా తరలిపోయారని, నీతి అయోగ్ సర్వే ప్రకారం ఆంధ్రప్రదేశ్ గతంలో నాణ్యమైన విద్యలో మూడో స్థానంలో ఉండగా నేడు 19వ స్థానానికి చేరిందని, అక్షరాస్యత విషయంలో దేశంలో ఆంధ్రప్రదేశ్ 30వ స్థానంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం డీఎస్సీని నిర్వహించి టీచర్లను నియమిస్తామని పేర్కొన్న జగనన్న ప్రభుత్వం ఒక్క డీఎస్సీని కూడా నిర్వహించ లేదని, ఒక టీచర్ను కూడా నియమించలేదని తెలిపారు. ఫీజు రీయింబర్స్మెంట్ పీజీ విద్యార్థులకు అమలు చెయ్యనందున పేద వర్గాలు ఉన్నత విద్యను పొందలేకపోతున్నారని తెలిపారు. ఎయిడెడ్ విద్యా సంస్థలును నిర్వీర్యము చేస్తుందన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం సక్రమంగా అమలు కావడం లేదని పేర్కొన్నారు. ఈ పరిస్థితులలో విద్యా అభిమానులు గాడి తప్పిన విద్యా వ్యవస్థపై జరిగే చర్చ గోష్టిలో పాల్గొని సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు.

స్లిమ్ విజయవంతం కావాలని కోరుతూ కేజీబీవీ విద్యార్థినల ప్రదర్శన

విశాలాంధ్ర - ఆనందపురం : స్లిమ్ విజయవంతం కావాలని కోరుతూ మండలంలోని నేళ్తేరు కేజీబీవీ విద్యార్థినుల ప్లే కార్డుల ద్వారా ప్రదర్శన సేశారు. జపాన్ అంతరిక్ష పరిశోధన సంస్థ జాక్సా విశ్వజయంగా లూనార్ లాండర్' లో చంద్రుడి ఉపరితలంపై నిలిచింది. జాబిల్లిపై వ్యోమ నౌకను సాఫ్ట్ లాంబింగ్ చేసిన 5వ దేశంగా (అమెరికా, రష్యా, చైనా, భారత్, జపాన్) జపాన్ నిలిచింది - స్మార్ట్ లాంటర్ ఫర్ ఇన్వస్టిగేషన్ మూన్ స్లిమ్ అనే ఈ తేలికపాట వ్యోమ నౌక గత ఏడాది సెప్టెంబర్ లో నింగిలోకి పయనమై ఈనెల 19 న శుక్రవారం రాత్రి '8' గంటల 50 ని?కు రోవర్లు చందమామ పై దిగాయి అని వాటినుండి జాబిల్లిపై దిగింది. రెండు డేటా భూమిపై అందు తుందని జపాన్ శాస్త్ర వేత్తలు వెల్లడించారు. అయితే ప్రస్తుతం బ్యాటరీ పై ఆధారపడి పనిచేస్తుందని దీనికి కారణం లాంటర్లో సోలార్లకలతో ఇబ్బంది తలెత్తడమే. స్లిమ్ విజయవంతం కావాలని కేజీబీవీ ప్రిన్సిపల్ చంద్రకళ విద్యార్థులు పాఠశాల ఆవరణలో ప్లకారులతో ప్రదర్శన చేపట్టారు.

శ్రీను దీక్షకు సంఘీభావం..

జైల్లో ఖైదీ దీక్షను దాచి పెట్టిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - మల్కాపురం : కోడి కత్తి కేసులో జగన్ మోహన్ రెడ్డి వాంగ్మూలం చెప్పాలని డిమాండ్ చేస్తూ నిందితుడు జనిపల్లి శ్రీనివాస రావు ఆమరణ దీక్ష కు మల్కాపురం దళిత ఐక్య వేదిక సంఘీభావం తెలిపారు..సంఘం అధ్యక్ష కార్యదర్శులు గుడాల ఈశ్వర రావు, కె.సుదర్శన్‌రావు ఆధ్వర్యంలో మల్కాపురం ఇండస్ట్రియల్ కాలనీ గ్రౌండ్‌లో యువకులు శ్రీను దీక్షకు మద్దతుగా ప్లకార్డులు ప్రదర్శించి నినాదాలు చేశారు.. కోడి కత్తి కేసులో శ్రినుకు బెయిల్ మంజూరు చేయాలని, జగన్ మోహన్ రెడ్డి కోర్టుకు వచ్చి సాక్ష్య చెప్పాలని, జైల్లో నిదితుడి దీక్ష పై ప్రభుత్వం ప్రకటన చేయాలనీ, ముఖ్య మంత్రి కోర్టుకు రాక పోతే కేసు ఎత్తి వేయాలని ఈశ్వర రావు, సుదర్శన్‌రావు డిమాండ్ చేశారు. విదస కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు మాట్లాడుతూ నాలుగు రోజులు గా జైల్లో జనిపల్లి శ్రీనివాసరావు దీక్ష చేస్తున్న సత్యాన్ని దాచి పెట్టి జైలు అధికారులు సమాజాన్నీ తప్పు దారి పట్టించారని, ఖైదీ ఆమరణ దీక్ష, అతని ఆరోగ్య పరిస్థితి పై జైలు అధికారులు న్యాయ మూర్తికి, న్యాయవాది కీ స్పష్టమైన సమాచారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐడిఆర్ఎఫ్ జిల్లా కార్యదర్శి పట్టా రమేష్, కేవీపీఎస్ నాయకుడు ఇమ్మానియెల్, బనాన నేత బల్ల కుమార్, జై బుద్ధ అషోడియేష్ కార్యదర్శి బూల భాస్కర రావు, సాయి వికాస్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రత ప్రతి ఒక్కరి భాధ్యత...

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా ఆదివారం మద్దిల పాలెం జంక్షన్లో వద్ద రవాణా శాఖా, పోలీసు సిబ్బందితో కలిసి రహదారి భద్రతకు సంబంధించిన ప్లే కార్డులతో వాహన చోదకులకు ప్రతి ఒక్కరు రహదారి భద్ర తను పాటించాలని అవగాహన కల్పిస్తూ మరియు హెల్మెట్ ధరించి ద్వి చక్ర వాహనములు నడిపిన వారికి, సీటు బెల్టు ధరించి నాలుగు చక్రముల వాహనం నడిపిన వాహన చోదకులకు, వారిని అభినందిస్తూ వారితో పాటు ఉన్న ఇతరులు కూడా స్ఫూర్తిదాయకంగా ఉండేదుకు పువ్వులు మరియు చాక్లెట్లను వారికి బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఆర్.టి.ఓ ఐ వేణు గోపాలరావు, మోటారు వాహనముల తనిఖీదారులు గణేష్ రెడ్డి, మన్మోహన్, సహాయక మోటారు వాహనముల తనిఖీదారులు కె.సుమన్ కుమార్, శ్రీనివాస యాదవ్, పాల్గొన్నారు.

విద్యార్థుల అపూర్వ కలయిక

విశాలాంధ్ర - చీడికాడ : మండలంలోని అప్పలరాజు పురం హైస్కూల్లో 1992 93 వ సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థిని విద్యార్థులు స్థానిక దేవి అమ్మవారి ఆలయం వద్ద అపూర్వకలేయకతో కలుసుకున్నారు వివద రంగాలలో స్థిరపడ్డ వారు 30 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో ఉదయం నుండి సాయంత్రం వరకు ఆటపాటలతో అనంధానికి అవధులు లేకుండా ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు ఎవరు ఏరంగలో స్థిరపడ్డది ఒకరికొకరు అడిగి తెలుసుకున్నార. ఆపదలో ఉన్న తోటి వాళ్ళని ఆదుకోవాలని తీర్మానం చేసుకున్నారు అనంతరం నరసింహారెడ్డి అప్పారావు ఉపాధ్యా యులను పుష్పగుచ్చాము ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నందరపు రమణబాబు ఎం.వరలక్ష్మి డి.భవాని గణపతి రమణ ఎం దేముడు తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలి అభివృద్ధే మా ప్రధాన ధ్యేయం : సుందరపు

-రాంబిల్లి,అచ్యుతాపురంతో యలమంచిలి అనుసంధానం

-మండల జనసేన నూతన కమిటీచే ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్ : అచ్యుతాపురం,రాంబిల్లిలతో యలమంచిలిని అనుసంధానం చేసి పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి,యలమంచిలి నియోజక వర్గ ఇంచార్జ్ సుందరపు విజయ్ కుమార్ అన్నారు. ఆదివారం నాడు యలమంచిలి పట్టణ పార్టీ కార్యాల యంలో మండల జనసేన పార్టీ అధ్యక్ష,కార్యదర్శులగా నియమించిన నూతనంగా కమిటీ సభ్యులతో సుందరపు విజయ్ కుమార్ స్వయంగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి రూరల్ పార్టీ అధ్యక్షులు అన్నం బాబ్జి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ నేటి నుంచి ఎన్నికలకు 80 రోజులు మాత్రమే ఉందని, ప్రణాళిక వ్యూహంతో ముందుకెళ్లాలన్నారు. ఈ తరుణంలో ఓటర్ లిస్ట్ లు ఒకటికి పదిసార్లు పరిశీలిస్తూ గ్రామాలలో బూత్ లెవెల్ కార్యకర్తలు ఓటర్లతో మమేకమవ్వాలని సూచించారు. మెజారిటీ అనేది అన్ని మండలాలలో మనకి పద్దా ఓట్లు మీద ఆధారపడి ఉంటుంది కనుక ప్రతీ మండలంలో ఓటర్లు ముఖ్యమన్నారు.తనకి వేరే వేరే నియోజకవర్గాలలో అవకాశాలు వచ్చాయని కానీ గత 15 సంవత్సరాలుగా యలమంచిలిలోనే తాను కష్టించి పనిచేసాను కనుక గెలుస్తాననే నమ్మకంతోనే ఇక్కడ సీటు ఆశిస్తున్నానన్నారు. తాను రాజకీయాలు చేయడానికి రాలేదని కేవలం అభివృద్ధిని కాంక్షించే ఎమ్మెల్యే అవ్వాలను కుంటున్నానన్నారు. మెగా కుటుంబంతో అత్యంత సన్నిహితంగా ఉండేది సుందరపు కుటుంబం మాత్రమేనని,జనసేనలో సుందరపు కుటుంబానికి అత్యంత ఆదరణ,గౌరవం లభిస్తుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి జరగాలి అంటే టీడీపీ-జనసేన ప్రభుత్వం రావాల్సిందేనన్నారు. మాజీ జెడ్పీటీసీ జనపరెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఓటమి వస్తుందిని తెలిసినా స్థిరంగా కొనసాగిన వ్యక్తి సుందరపు విజయ్ కుమార్ అని అన్నారు. రాజకీయం చేయాలంటే డబ్బు కావాలి కనుక విజయ్ కుమార్ తన సొంతంగా సంపాదించిన డబ్బుతో మాత్రమే రాజకీయం చేస్తున్నారన్నారు. అలాగే 2012 నుంచి టిడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడుతో విజయ్ కుమార్ వెన్నంటి ఉన్నారని మండలంలో టీడీపీ క్యాడర్ కి కూడా విజయ్ కుమార్ అంటే అత్యంత అభిమానం ఉందన్నారు.నియోజకవర్గంలో ప్రతీ మండలానికి పార్టీ కార్యాలయమనేది ఒక్క జనసేనకే సాధ్య మైందన్నారు. అనంతరం ఏటికొప్పాక నుంచి జనసేనలోకి వచ్చిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్య క్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం సోమునాయుడు,నాలుగు మండలాల అధ్యక్షులు, యల మంచిలి పట్టణ ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణ, సీనియర్ నాయకులు గుర్రాల శేఖర్,పైలా రామునాయుడు, వీర మహిళ వీర మహిళ ధనలక్ష్మి, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు.